ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
ఆదివారం 03, డిసెంబర్ 2023 8 పేజీలు



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

-రామయ్యకు వైభవంగా సువర్ణ తులసి అర్చన



8వ పేజీలో...








2 లో..

# క్షణ.. క్షణం ఉత్కంఠ

నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

జిల్లాలో తొలి ఫలితం వైరా

చివరి ఫలితం ఖమ్మం

కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత

ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం

శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోనే ఐదు నియోజకవర్గాల ఫలితాలు

అందరి చూపు ఖమ్మం వైపే

**ఖమ్మం డిసెంబర్ 2 ప్రభాతవార్త:** అభ్యర్థుల భవితవ్యం తేలే గడియ రానే వచ్చింది. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో నన్ను ఉత్కంఠ ప్రతి ఒక్కరిలో నెలకొంది. అధికార పార్టీ బిఆర్ఎస్, ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా అన్న రీతిలో తలబడుతున్నారు. ఫలితాలు ఎలా ఉంటాయో తెలుసుకునేందుకు నరాలు తెగే ఉత్కంఠతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. బెట్టింగ్ రాయుళ్లు బెట్టింగులు కాస్తూ మరింత కాక రేపుతున్నారు. యుద్ధాన్ని తలపించే రీతిలో ఎన్నికల ఫలితాలు కొనసాగుతున్నాయి.

2వ పేజీలో...

## కౌంటింగ్ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల



8వ పేజీలో...

## నేడు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకూ అనుమతి లేదు

- ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



8వ పేజీలో...

## బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి



# గెలుపోటములపై భారీగా.. బెట్టింగ్‌లు

మరికొన్ని గంటలే... సమయం

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేసిన అధికారులు

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** టిక్.,.. టిక్... టిక్... అంటూ సమయం ముందుకు కదులుతున్న కొద్దీ... అభ్యర్థుల గుండె చప్పుడు కూడా అంతే వేగంగా కొట్టుకుంటుదనే చెప్పాలి... ఎందుకంటే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానుండటంతో అభ్యర్థులతో పాటు జిల్లా వాసుల్లో మరింత ఉత్కంఠత నెలకొంది. గెలుపోటములపై అన్ని నియోజకవర్గాల్లో భారీగానే బెట్టింగ్‌లు వేసుకున్నట్లు తెలుస్తోంది... సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే విషయం బహిర్గతం కావడానికి మరికొన్ని గంటలు మాత్రమే మిగిలిఉన్నాయి. ఏ పార్టీ గెలుస్తుంది.. ఎవరు అధికారంలోకి వస్తారు.. పదేళ్లు పాలించిన వారే మరలా అధికారంలోకి వస్తారా.. లేదా ఓటర్లు మార్పు కోరుకుంటూ కొత్తవారికి అవకాశం ఇచ్చారా అనే

# క్షణం.. క్షణం ఉత్కంఠ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు చెందిన ఓట్ల లెక్కింపు నేడు చేపట్టనున్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని పొన్నెకల్లు వద్ద ఉన్న శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు.

నేటి ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానుంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ పత్రాలను లెక్కించనున్నారు. అర్ధగంట అనంతరం పోస్టల్ బ్యాలెట్ పత్రాలతో పాటు ఈవీఎం లో నిక్షిప్తమైన ఓట్లను లెక్కించనున్నారు.

ఐదు నియోజకవర్గాలను సపరేటుగా టేబుల్ లను ఏర్పాటు చేసి రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించనున్నారు. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మొత్తం 14 56 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగగా, వీటిల్లో ఖమ్మం నియోజకవర్గంలో 35 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటింగ్ యంత్రాలను 16 టేబుల్లలో 23 రౌండ్లలో ఫలితాలను జిల్లా అధికారులు వెల్లడించనున్నారు. మధిర నియోజకవర్గంలో 268 పోలింగ్ బూతులకు గాను 14 టేబుల్ లను 20 రౌండ్లలో పూర్తి చేయనున్నారు. అదేవిధంగా పాలేరు నియోజకవర్గంలో 289 పోలింగ్ స్టేషన్లకు గాను 14 టేబుల్ లలో 21 రౌండ్లలో కౌంటింగ్ జరగనుంది. సత్తుపల్లి నియోజకవర్గంలోని 292 పోలింగ్ బూతులలో ఎన్నికల్లో జరగగా వీటి ఫలితాలను 14 టేబుల్ 21 రౌండ్లలో రిజల్ట్ వెల్లడించనున్నారు. అదేవిధంగా వైరా నియోజకవర్గంలోని 252 పోలింగ్ బూత్ లలో 14 టేబుల్లో 18 రౌండ్లలో కౌంటింగ్ జరగనుంది.



మొత్తం జిల్లాలో ఐదు నియోజకవర్గాలు 72 టేబులు, 103 రౌండ్లలో ఎన్నికల ఫలితాల ప్రక్రియ చేపట్టనున్నారు.

ఖమ్మం జిల్లాలో తొలి ఫలితం వైరా నియోజకవర్గం వెల్లడి కానుండగా, సాయంత్రం ఖమ్మం పాలేరు నియోజకవర్గం ఫలితాలు వెల్లడి కానున్నాయి.

కౌంటింగ్ సెంటర్ వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎటువంటి సంఘటనలకు తావు లేకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పర్యవేక్షణలో ముందస్తు చర్యలు చేపట్టారు.

రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. హేమ హేమీలు ఇక్కడ పోటీ పడుతున్నారు. ఖమ్మంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రస్తుతం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మధ్య రసవత్తర పోరు కనబడుతుంది. పాలేరులో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మధ్య నువ్వా నేనా అన్న రీతిలో తల్లబడుతున్నారు. మరోవైపు మధిరలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఏ మేరకు గెలుస్తాడో నన్ను ఆందోళన నెలకొంది. వైరా, సత్తుపల్లి, ఫలితాలు ఎలా ఉంటాయో అన్న టెన్షన్ ప్రతి ఒక్కరిలో నెలకొంది. ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ తమ ఫలితాలను ప్రకటించాయి. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు ఉన్నట్లు ప్రచారం కొనసాగుతుండగా, అధికార పార్టీ మాత్రం తామే గెలుస్తామని మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.

జిల్లాలో 12 లక్షల పైచిలుకు ఓటర్లు ఉండగా, 10 లక్షల పైచిలుకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఓటర్లు కూడా చైతన్యవంతులై రాజకీయ వివాదాలకు వెళ్లకుండా జాగ్రత్త పడడం విశేషం. ఓటర్లు తమ మనో భావాన్ని ఓటింగ్ రూపంలో మాత్రమే వ్యక్తపరచడం కోస మెరుపు. ఖమ్మం జిల్లాలో ఫలితాలు ఎలా ఉంటాయో అన్న ఆత్రుత రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది. ఇప్పుడు అందరూ చూపు ఖమ్మం వైపు ఉంది. మరి కొన్ని గంటల్లో అభ్యర్థుల భవితవ్యం వెల్లడి కానుంది.

# కౌంటింగ్ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:**



కౌంటింగ్ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో జరగనున్న ఐదు నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమేరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ సాయుధ బలగాల పహారా చేపట్టినట్లు చెప్పారు. కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఐదు నియోజకవర్గాల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేశామని, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా స్ట్రాంగ్ రూమ్‌లతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం నిశిత పరిశీలనకు సీసీ కెమేరాలను అమర్చి మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఓట్ల



లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులు ఎవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టామని అన్నారు. కౌంటింగ్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించేడి అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకలకు



కోసం వేరువేరు మార్గాల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. మీడియా కేంద్రం, అల్పాహారం, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, మంగీలాల్, శిరీష, కార్తీక్, డీఆర్డీవో మధుసూధన్‌రాజు ఉన్నారు.



## ర్యాలీలు, విజయోత్సవాలు నిషేదం

**చుంచుపల్లి, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఎన్నికల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని, ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, డీజేలు పెట్టి బైక్ ర్యాలీలు చేయడం, బాణసంచా కాల్చడం, ప్రజలు ఒకేచోట గుమికూడటం చట్టరీత్య నేరమని చుంచుపల్లి సీఐ పెద్దన్నకుమార్ అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ నెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, 144 సెక్షన్ అమలులో ఉందని, ప్రజలు గమనించాలని, మద్యం అమ్మకాలపై కూడా నిషేదం విధించారని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## గొత్తికోయల నివాసాల్లో తనిఖీలు

**జూలూరుపాడు, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఎలకలొడ్డు సమీప ప్రాంతాల్లో నివసిస్తున్న గొత్తికోయల నివాసాల్లో శనివారం స్థానిక అటవీశాఖ రేంజ్ అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో అటవీ జంతువుల వేట చేస్తున్నారా అనే విషయంపై ఆరా తీస్తూ తనిఖీలు చేశారు. వేటకు ఉపయోగించే వలలు ఇతర వస్తువులు ఏమైన ఉన్నాయేమోనని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ... అడవీ జంతువుల వేట నిషేదమని, అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో లక్ష్మీనర్సు, మల్లయ్య, ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలు చింతా వెంకటేశ్వర్లు, కిషనర్, రహీం, నరసింహారావు, రవిలు పాల్గొన్నారు.

## అప్రంటీస్ పూర్తి చేసుకున్న వారికి వీడ్కోలు

**కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో అవుట్‌డోర్ ఎలక్ట్రికల్ టీం ఆధ్వర్యంలో హెచ్‌వోడీ శ్రీకాంత్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని అప్రంటీస్ పూర్తి చేసుకున్న వారికి వీడ్కోలు పలికారు. ప్రతీ ఒక్కరూ మంచి డిసిప్లేన్‌గా నైపుణ్యత కలిగి మంచి నిబద్దతతో పనిచేయడం వల్ల రాబోయే రోజుల్లో ఉద్యోగాలు సంపాదించి మంచి భవిష్యత్తు ఏర్పర్చుకోవాలని, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ ఇంజనీర్లు శంకర్, అనీల్, ఉపేందర్‌బాబు, ఎండీ సత్తార్‌పాషా, ఎలమందల రవి, శ్రీకాంత్ శర్మ, దేవేందర్, ఎల్లయ్య, శ్రీనివాస్, మహేశ్వరరావు, రియాజ్, పరశురాం, ప్రకాష్, బిల్లా కృష్ణారావు, లింగయ్య, రామకృష్ణ, నరసింహారావు, రమేష్, నరేష్, మోహన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## టీవీపీఎస్ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం

**కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:**

తెలంగాణ విభిన్న ప్రతిభా వంతుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారిణి వేల్పుల విజేత ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి వికలాంగుల దినోత్సవం నాడు తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం నుంచ రావాల్సిన అన్ని వసతులను కల్పిస్తానని అన్నారు. గుండవేనేని సతీష్, కాటి నాగేశ్వరరావు, జగ్గు దాస్, రాము, లింగయ్య, కలబాబు, చాంద్‌పాషాలు పాల్గొన్నారు.

# క్షణం క్షణం ఎన్నిక ఫలితాల కోసం నిరీక్షణ

### -నియోజకవర్గ అభ్యర్థి విజయంలో సింగరేణి మండలం కీలకం -ఎవరికి వారే మెజారిటీపై ధీమా

కారేపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నవంబర్ 30వ తేదీన జరిగిన ఎన్నికల్లో వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండలం కీలకంగా మారనున్న క్రమంలో ప్రజలు వివిధ పార్టీల నాయకులు క్షణం క్షణం ఎన్నికల ఫలితాల కోసం నిరీక్షిస్తున్న వైనం ఇది నియోజకవర్గ పరిధిలో గల ఏన్కూరు జూలూరుపాడు కొనిజర్ల వైరా సింగరేణి మండలాలు ఉన్నాయి కాగా వైరా నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 1,93,069 ఉండగా అందులో 1,67,389 పోలయ్యాయి పోలింగ్ బూతులు 252 ఏర్పాటు చేయగా 18 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగనున్నది అయితే ప్రధాన రాజకీయ పార్టీలైన బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థి విజయాలపై ఎవరికి వారే ధీమాలో ఉన్నారు నియోజకవర్గంలో అభ్యర్థి ఫలితం విషయంలో సింగరేణి మండలమే కీలకంగా మారనున్నది. మండలంలో సుమారు 85శాతం పైగా ఓటింగ్ నమోదయింది అయితే మండలంలోని మేజర్ గ్రామపంచాయతీల ఓట్ల మెజారిటీతోనే అభ్యర్థి విజయం ఆధారపడనున్నది ఎన్నిక ప్రచార పోరులో పార్టీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహించగా మా పార్టీ అభ్యర్థికే అధిక ఓట్లు పడ్డాయని ఇరు వర్గాల నాయకులు చర్చించుకుంటున్నారు. అయితే ఎన్నికల ఫలితం మాత్రం మండల మెజారిటీ ఏ పార్టీకి అనుకూలిస్తుందో ఆ అభ్యర్థి విజయం సాధించే అవకాశాలు మెండుగా ఉంటాయి వివిధ గ్రామాల ఓటింగ్ సరళిని బట్టి చూస్తే ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ కు స్వల్ప మెజర్టీ వస్తుందనది భావిస్తున్నారు ఇరువురి మధ్య 2000 ఓట్ల వ్యత్యాసం ఉంటుందనేది అంచనా ఏది ఏమైనా ఆదివారం జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ పట్ల మండల ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు.

## జోరుగా పందాలు

దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 2, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు, ఓటమిలపై జోరుగా పందాలు సాగుతున్నాయి. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గ్రామాలవారిగా, వార్డుల వారిగా పోలైన ఓట్లు ప్రధాన పార్టీల మద్దతుదారులు, అభిమానులు తమ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు పోలయ్యాయని,గెలుపు తమదేనని కూడికలు, తీసివేతలు చేస్తున్న నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులపై పందెం రాయుళ్లకు మంచి అవకాశం దొరికింది. అశ్వారావుపేట నియోజకవర్గం ఆంధ్రా సరిహద్దు ప్రాంతం కావడంతో ఆంధ్రా నుండి తెలంగాణ ప్రాంతానికి వచ్చి గెలుపు ఓటమిలతోపాటు మెజార్టీపైన పందాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామ స్థాయి కార్యకర్తల నుండి మండల స్థాయి పార్టీల నాయకులు గెలుపు మాది అంటే మాది అని మేక పోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. నేడు బ్యాలెట్‌బాక్సులలో నిక్షిప్తమైన ఉన్నటువంటి అభ్యర్థుల భవితవ్యం తేలనుండటంతో అటు పందెం రాయుళ్లకు, ఇటు అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్ నెలకొంది.

## జారెని కలిసిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి



దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 2, ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినానారాయణను తెలంగాణ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి తిరువీధుల జేమ్స్ గండుగలపల్లిలోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జారె ఆదినారాయణ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గద్దల వెంకట రమణ, బొబ్బిలి జగన్నాథం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడులు



హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 2 ప్రభాతవార్త: మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఎరగాని రామస్వామి ఆధ్వర్యంలో శనివారం జరిగింది.ఈ స్వాములకు శరణుఘోషలతో అయ్యప్పస్వామి సంకీర్తనలతో మార్మోగుతూ ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఎరగాని గురవయ్య,గుర్రం వెంకన్న,ఎరగాని వీరస్వామి, గంధసిరిగురవయ్య,గువ్వల నాగేశ్వరరావు,తాళ్ల గురవయ్య,పెనుబల్లి వెంకన్న,ఎరగాని సతీష్,భక్తులు అధిక సంఖ్యలో

## డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు అనితకు డాక్టరేట్ లభ్యం



నేలకొండపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త: నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డి గ్రీ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకురాలు పి.అనితకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. భౌతికశాస్త్రం విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డి.కరుణసాగర్ పర్యవేక్షణలో 'స్టడీస్ ఆన్‌లైట్ ఇంటెన్సిటీ డిస్ట్రిబ్యూషన్ ఎట్ ది ఫోకస్ అండ్ అవుటాఫ్ ఫోకస్ ప్లేన్స్ ఆఫ్ ఆప్టికల్ సిస్టమ్స్ విత్ కాంప్లెక్స్ పీపుల్ ఫంక్షన్' అనే అంశం పై అధ్యాపకురాలు పి.అనిత సమర్పించిన గ్రంథానికి గాను డాక్టరేట్‌ను ప్రధానం చేసారు. ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు పి.అనితకు డాక్టరేట్ లభించడం పట్ల ఆ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, వైస్‌ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హర్షం ప్రకటిస్తూ అభినందించారు. కళాశాల అధ్యాపకురాలు పి.అనితకు లభించిన ఉన్నతమైన డాక్టరేట్ ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు కళాశాల కీర్తి మరింతగా పెరుగుతుందని వారు తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం..

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం బాలసాని శ్రీనివాస్ గౌడ్ రమాదేవి ల కుమారుడు సిద్ధార్థ పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు సిద్ధార్థకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్ళు అష్ట ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రిషిత, గురుస్వాములు రాజు గురుస్వామి, అశోక్ గురుస్వామి, పెరమళ్ళ సమ్మయ్య గురుస్వామి, రాజయ్య గురుస్వామి, శ్రీధర్ గురుస్వామి, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఓడినా గెలిచినా ప్రజాపక్షమే

కోదాడ రూరల్,ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజవర్గంలో ఓడినా గెలిచినా ప్రజల పక్షం ఉంటానని సీపీఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గంలో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.




### ర్యాలీలు నిషేధం నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## మండలంలో అమలులో ఉన్న 144 సెక్షన్

కారేపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త : ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు మండలంలో విజయోత్సవ ర్యాలీలు నిషేధించడం అయినదని 144 సెక్షన్ అమలులో ఉన్న క్రమంలో ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కారేపల్లి ఎస్సై బాల రామారావు అన్నారు స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఎస్సై రామారావు మాట్లాడుతూ... నేడు ఎలక్షన్ కౌంటింగ్ నేపథ్యంలో రాజకీయ పార్టీ లీడర్లు, పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా ర్యాలీలు, డీజేలు ఉపయోగించరాదని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం 144 సెక్షన్ అమలులో ఉందని అన్నారు. బాణసంచా కాల్చడం, నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండరాదనీ, ఎటువంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదనీ, ఎన్నికల ఫలితాల అనంతరం ఎలక్షన్ కమిషన్ అనుమతితో మాత్రమే విజయోత్సవర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

## తమ్ముడు పై దాడి కేసులో అన్నపై కేసు నమోదు

కారేపల్లి,డిసెంబర్ 2, ప్రభాతవార్త : సింగరేణి మండలం మంగళ్ తండా గ్రామంలో తమ్ముడు పై దాడికి పాల్పడాడని అభియోగంపై అన్నపై కేసు నమోదయింది దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి పోలీసుల కథనం ప్రకారం మండలంలోని మంగళ్ తండాకి చెందినటువంటి పిల్లలమర్రి లక్ష్మణ్ అనే వ్యక్తి స్థలంలో గడ్డివాము ఏర్పాటుపై నెలకొన్న వివాదం విషయమై పిల్లలమర్రి వీరన్న లక్ష్మణ్ ఇరువురి అన్నదమ్ముల మధ్య వాదోపవాదాలు జరిగాయి అన్నారు ఈ క్రమంలో పిల్లలమర్రి వీరన్న కర్రతో లక్ష్మణ్ పై దాడి చేయగా తలపై గాయమైందన్నారు లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన పిల్లలమర్రి వీరన్నతో పాటు సహకరించిన కుమారుడు నరేంద్ర లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కారేపల్లి ఎస్ఐపి రామారావు తెలిపారు.

## బిటెక్ విద్యార్థికి ల్యాప్టాప్ వితరణ




వైరా,డిసెంబర్02,ప్రభాతవార్త: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుండ్రు వరలక్ష్మీ ఆధ్వర్యంలో వైరా మండలం విప్పలమడకకు చెందిన బిటెక్ చదువుతున్న లీలాక్రిష్ణప్రసాద్‌కు ల్యాప్టాప్ అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ దాతలను అభినందించారు. లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత ఉన్నత, విద్యకై ల్యాప్టాప్ అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, తోటకూర శ్రీకాంత్, పారుపల్లి కృష్ణారావు, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, కె.గోపి పాల్గొన్నారు.

## నేడు మద్యం దుకాణాలు, విజయోత్సవాలు బంద్

కల్లూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త



శాసనసభ ఫలితాల సందర్భంగా నేడు ఆదివారం ఉదయం గం. 6.00ల నుంచి సాయంత్రం గం. 6.00ల వరకు మద్యం దుకాణాలు మూసివేసి ఉంటాయని, అదే విధంగా విజయోత్సవ సభలు, సమావేశాలు, బాణసంచా కాల్చవద్దని, నిర్వహించవద్దని కల్లూరు ఎస్సై రఘు తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు, నాయకులు సహకరించాలని ఆయన కోరారు.

# దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలి

**: జడ్జి భానుమతి**

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 2 – ప్రభాతవార్త:**

దివ్యాంగులకు అంగవైకల్యం అడ్డుకాదని, ఆత్మ న్యూనత భావాన్ని పక్కనపెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం కాంట్రాక్టర్స్ కాలనీ పాల్వంచలో ఉన్న అగాపే మూగ, చెవిటి పిల్లల కేంద్రంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా న్యాయమూర్తి మాట్లాడుతూ... అంగవైకల్యాన్ని జయించి చాలా మంది దివ్యాంగులు అనేక రంగాల్లో విజేతలుగా రాణించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, జనరల్ సెక్రటరీ రామారావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు, న్యాయవాదులు అనుబ్రోలు రాంప్రసాదరావు, మెండు రాజమల్లు, శ్రీనివాసరావు, జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతి, రేపాక ప్రసాదరావు, ఎండీ రంజాన్, శరత్‌కుమార్‌లు పాల్గొన్నారు.






# నేడు కౌంటింగ్

**-11 టేబుళ్లు, 18 రౌండ్స్**

**-పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 2 :**

ఈ నెల 3న ఆదివారం పినపాక నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోల్ అయిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ శనివారం తెలిపారు. పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. పినపాక నియోజకవర్గం ఈవీఎంలను పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచనట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 244 పోలింగ్ స్టేషన్‌లకు సబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం 14 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు, ఈ పర్యవేక్షణకు 18 (రౌండ్స్)టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లకు గాను 1,58,978 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు పోలింగ్ 80.13 శాతం నమోదైనట్లు, పినపాక ఎన్నికల బరిలో 18 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

# పాల్వంచలో 144 సెక్షన్ అమలు

**- అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**- పాల్వంచ సీఐ వినయ్‌కుమార్**

**పాల్వంచ క్రైం, డిసెంబర్ 2 – ప్రభాతవార్త:**

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ఆదివారం పాల్వంచ కేఎస్పీ రోడ్‌లోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో కొనసాగించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ తెలిపారు. అందులో భాగంగా అల్లూరి సెంటర్ నుంచి కరకవాగు వరకు ఎంట్రెన్స్ ఉన్న భారత్ పెట్రోల్ బంక్ వరకు నో ఎంట్రీ జోన్‌గా ప్రకటించామని, నో ఎంట్రీ జోన్ లోకి ఎవరికీ అనుమతి లేదని అన్నారు. పట్టణ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు నిషేదమని అన్నారు. కరకవాగు, కిన్నెరసాని, ఉల్వనూరు తదితర ప్రాంతాలకు వెళ్లే వారు పాల్వంచ



నవభారత్ ప్రాంతాలోని జెన్కో కాలనీ ఎదురుగా ఉన్న ప్రియదర్శిని కాలనీ, సీతారాంపట్నం మీదుగా భారత్ పెట్రోల్ బంక్ ఏరియా నుంచి కిన్నెరసాని వైపు ప్రయాణింఆలని, సూరారం, పాండురంగాపురం, రెడ్డిగూడెం ప్రజలు సీ కాలనీ సెంటర్, అభ్యుదయ స్కూల్ సెంటర్, కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్ మీదుగా ప్రయాణించాలని అన్నారు.

# ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట భద్రత

**-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-మద్యం దుకాణాలు నేడు బంద్**

**-144 సెక్షన్ అమలు**

**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 2 :**

ఈ నెల 3న అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పటిష్ట పోలీసు భద్రతా ఏర్పాటు చేసినట్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మణుగూరు డీఎస్పి ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కౌంటింగ్ భద్రతా ఏర్పాట్లలో భాగంగా పినపాక నియోజకవర్గంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. మద్యం అమ్మకాలపై నిషేదం ఉందన్నారు. ఈ



నెల 3 ఉదయం 6 గంటల నుండి 4 తేదీ ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని అన్నారు. కౌంటింగ్ సెంటర్ల వద్దనే కాకుండా బహిరంగ ప్రదేశాల్లో ఆంక్షలు అమలులో ఉంటాయని 5గురి కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండకూడవద్దన్నారు. ఎక్కడా కూడా బాణా సంచాలు కాల్చవద్దన్నారు. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

# ఈ నెల 5వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది

**కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్**

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 2 – ప్రభాతవార్త:**



ఈ నెల 5వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఎలక్షన్ కోడ్‌తో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్ అన్నారు. వన్‌టౌన్ పరిధిలోని ప్రజలు, పార్టీల నాయకులు, కార్యకర్తలు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి బాణసంచాలు, విజయోత్సవ రానయలీలు, డీజేలు, బైక్ ర్యాలీలు చేయకూడదని, ప్రజలు ఒకేచోట గుమికూడదవద్దని, చట్టరీత్యా నేరం అవుతుందని అన్నారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు. ఈ నెల 5వ తేదీ వరకు ఎన్నికల కోల్ అమలులో ఉంటుందని, 144 సెక్షన్ కూడా అమలు చేస్తారని, ప్రజలు , పార్టీల నాయకులు గమనించి తమకు సహకరించాలని కోరారు.

# ఏషియా 6వ ఈఎంఎస్ అవార్డుల ప్రదానంలో జీహెచ్ఎస్

**కొత్తగూడెం, డిసెంబర్ 2 – ప్రభాతవార్త:**




జపాన్‌లోని టోక్యోలో నిర్వ హించిన ఏషియా 6వ ఈఎం ఆర్‌ఐకు ఏషియా కోవిడ్ వారియర్ అవార్డు అందుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోవిడ్ అత్యవసర సమ యంలో గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఈఎంఎఆర్‌ఐ రాష్ట్ర వ్యాప్తంగా 25.3 లక్షల మందికి ఎమర్జెనర్సీ మెడికల్ టెక్నీషియన్ సహాయంతో వైద్య సేవలు అందించిందని అన్నారు. గతంలో జపాన్‌లోని 6వ ఏషియా టోక్యో కాన్ఫరెన్స్‌లో అత్యవసర వైద్య సేవలు రంగంలో సంస్థ గత వర్గం కింద కోవిడ్ 19 వారియర్ అవార్డును అందుకుందని తెలిపారు. కాల్ ఆఫ్ డ్యూటీకి మించి మినహాయింపు పనిని ప్రదర్శించినందుకు ఇనిస్టిట్యూట్‌కు అవార్డు ఇవ్వబడిందని అన్నారు.

# ప్రజలు, పార్టీల కార్యకర్తలు పోలీసులకు సహకరించాలి

**- విజయోత్సవ ర్యాలీలు నిషేధం : త్రీటౌన్ సీఐ మురళి**

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 2 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలోని ప్రజలు, వివిధ పార్టీల కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించవద్దని, ఎన్నికల కోడ్ అమలులో ఉందని త్రీటౌన్ సీఐ మురళి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి బాణసంచాలు, విజయోత్సవ రానయలీలు, డీజేలు, బైక్ ర్యాలీలు చేయకూడదని, ప్రజలు ఒకేచోట గుమికూడదవద్దని, చట్టరీత్యా నేరం అవుతుందని అన్నారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

# 5వరకు ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంది

**-ఎన్నికల నియమాలు అతిక్రమిస్తే చట్టరీత్య చర్యలు తప్పవు : సీఐ నాగరాజురెడ్డి**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**

భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఆదివారం ఉదయం నుండి ఎన్నికల లెక్కింపు కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి విజయోత్సవ ర్యాలీ, డిజేలు పెట్టి బైక్ ర్యాలీలు చేయడం, బాణాసంచాలు కాల్చడం, ప్రజలు ఒకే చోట గుమ్ముగూడటం చట్టరీత్యా నేరం అని, ఈనెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, 144 సెక్షన్ అమల్లో ఉందని భద్రాచలం ఇన్‌స్పెక్టర్ పి.నాగరాజు రెడ్డి ప్రజలకు తెలియజేశారు. కావున ప్రజలు పోలీస్ శాఖ వారికి సహకరించవలసిందిగా కోరారు. మద్యం అమ్మకాలపై కూడా నిషేధం విధించారని, ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకొనబడును అని తెలిపారు.

# శ్రమించిన నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు

## -ఖమ్మం అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
శనివారం ఖమ్మం నగరం మమత క్యాంపస్‌లోని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పువ్వాడ అజయ్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పువ్వాడ మాట్లాడుతూ.. ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నన్ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన నాటి నుండి నా విజయం కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతోని ప్రజల మనసులు గెలుచుకొని మనం మళ్ళీ అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. మొదటిసారి కేసీఆర్ ఎన్నికల రంగంలోకి దిగినప్పుడు కేవలం 63 సీట్లతోనే ఆరోజున అధికారంలోకి రావడం జరిగిందన్నారు. 63 సీట్లతో అధికారంలోకి వచ్చినా కూడా వచ్చిన తెలంగాణను కూలదోయాలని వచ్చిన ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని వచ్చిన తెలంగాణని రెచ్చగొట్టాలని ప్రయత్నం చేశారన్నారు. మొదటి టర్మ్‌లోనే చాలా మంది ఇదే కాంగ్రెస్ నాయకులు వచ్చిన తెలంగాణను మళ్ళీ ఆంధ్రలో కలపుతామని కుట్రలు కూడా చేశారన్నారు. కానీ కేసీఆర్ అలాంటి కోట్లను ఛేధించి ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనుకున్న వాళ్లకే చెంపపెట్టులాగా ఓటుకు నోటు కేసులో దొంగల్ని పట్టించి, ఈ రాష్ట్రాన్ని సుశీలమైన పాలనను అందించి మళ్ళీ రెండవసారి ఎన్నికలకు వెళ్లారని, రెండోసారి ఎన్నికలకు వెళ్లినా కూడా మళ్లీ సమైక్య వాదులంతా కలిసి అదే కుట్రలను పన్ని వచ్చిన తెలంగాణను విఫల తెలంగాణగా చిత్రీకరించాలని కుట్రలు చేశారని పేర్కొన్నారు. అన్ని పార్టీలు కలిసి వచ్చి మహాకూటమి రూపంలో కేసీఆర్‌ని ఒంటరి చేసి ఓడించాలని శాయ శక్తుల ప్రయత్నం చేసినయని, అన్ని పార్టీలు చేయని ప్రయత్నం లేదని అన్నారు. ఆనాడు అన్ని పార్టీలు కలిసి ఆనాడు టీఆర్ఎస్ పార్టీని ఓడించాలని ఇదే మైండ్ గేమ్ ఆడారని, ఇదే ఎగ్జిట్ పోల్స్ ఇచ్చారని, అప్పుడు కూడా కానీ ప్రజల ఆశీర్వాదం బీఆర్ఎస్‌కే ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్ 88 సీట్లు బ్రహ్మాండగా ఎవరూ ఊహించని విధంగా అధికారంలోకి రావడం జరిగిందన్నారు. త్రాగునీరు ఇచ్చిన తరువాతనే 2018లో ఎన్నికలకు వెళ్ళడం జరిగిందన్నారు. అలాంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. తొలిసారి గెలిచిన అనంతరం శాసనసభలో 24 గంటల నిరంతరం విద్యుత్ అందిస్తామని కేసీఆర్ చెప్పారని, రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించారని, అదే సభలో కేసీఆర్ ప్రకటన చేయగా అప్పుడు జానరెడ్డి ఆచరణ సాధ్యం కాదని అపహాస్యం చేసిన సందర్భం గుర్తు చేశారు. అలా చేస్తే గులాబీ జెండా కప్పుకుని మీకు అనుకూలంగా ప్రచారం చేస్తా అని చెప్పారని, వాళ్ళు మయం అయ్యారు కానీ కేదు నిరంతర విద్యుత్, రైతులకు ఉచిత విద్యుత్ మాత్రం మన ముందు ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. చిన్న రాష్ట్ర, కొత్త రాష్ట్రంలో జరుగుతునన్ని సంక్షేమ పథకాలు మరెక్కడా జరగడం లేదు అన్న దానిలో అతిశయోక్తి లేదన్నారు. జీడీపీ, వడ్లు పండించిన ధాన్యం, ధాన్యం కొనుగోలులో గానీ, ఉచిత విద్యుత్, ఎరువలు, విత్తనాలు, పెన్షన్లు, ఇలా అనేక పథకాలు అందిస్తున్నది కేసీఆర్ ఒక్కరే అన్నారు. మళ్ళీ గెలిచేది మనమే అని స్పష్టం చేశారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

## -రామయ్యకు వైభవంగా సువర్ణ తులసి అర్చన

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం,సువర్ణ తులసి అర్చన నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం



## -ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో తాత మధుసూదన్ మాట్లాడుతూ.. ఈనెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మా పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పార్టీ అభ్యర్థుల విజయానికి అంకిత భావంతో కష్టపడ్డారని, పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కష్టపడ్డ ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు, పార్టీ నాయకులకు వివిధ హోదాల్లో పని చేసిన సీనియర్ నాయకులకు, నియోజకవర్గ సమన్వయకర్తలకు జిల్లా పార్టీ తరపున శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ అభ్యర్థులకు నిత్యం దిశా నిర్దేశం చేస్తూ, ఎన్నికల ప్రక్రియకు వెన్నుదన్నుగా నిలచిన పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి, హరీష్ రావుకి జిల్లా పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాతో పాటు జిల్లా ఎన్నికల సమన్వయ బాధ్యతలు నిర్వహించిన బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్ధసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్రలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కంటే ఈ ఎన్నికలు భిన్నంగా జరిగాయని, అభివృద్ధి, సంక్షేమం వైపు ప్రజలు నిలబడ్డారని, మా పార్టీ అధికారంలోకి రాబోతుందని, కేసీఆర్ హ్యాట్రికహ ముఖ్యమంత్రి కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ, జిల్లా యువజన అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, సమన్వయ కమిటీ సభ్యులు డోకుపర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# భౌతికశాస్త్ర అధ్యాపకురాలు అనితకి డాక్టరేట్

**ఖమ్మం,డిసెంబర్ 2, ప్రభాతవార్త ః**



భౌతికశాస్త్ర అధ్యాపకురాలు పి. అనితకి డాక్టరేట్ వరించింది ఉప్పుప్పుసాక గ్రామానికి చెందిన భౌతికశాస్త్ర సహాయ అధ్యాపకురాలు పి. అనితకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రదానం చేసింది. భౌతిక శాస్త్ర విభాగంలో ఓయూ సీనియర్ ప్రొఫెసర్ డి. కరుణ సాగర్ పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ లైట్ ఇంటెన్సిటి డిస్ట్రిబ్యూషన్ ఎట్ ది ఫోకస్ అండ్ అవుటాఫన ఫోకస్ ప్లేన్స్ ఆఫ్ ఆప్టికల్ సిస్టమ్స్ విత్ కాంప్లెక్స్ పీపుల్ ఫంక్షన్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆమె ప్రస్తుతం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల లో భౌతికశాస్త్ర సహాయ అధ్యాపకురాలుగా తన సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ, తన తల్లి తండ్రులు అమృత లాజర్లు, భర్త రాములు తనను ఎంతో కష్టపడి చదివించడం తోనే ఈ స్థాయికి చేరుకోగలిగాను అని అన్నారు. ఈ ఉన్నతమైన డిగ్రీ సాదించడంలో తన పిల్లలు రశ్మిత, శ్రీ వర్షల సహకారం మరవలేనిది అన్నారు.

# పర్ణశాలను సందర్శించిన జార్ఖండ్ సీఆర్పీఎఫ్ డీఎస్పీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సీఆర్పీఎఫ్ 154 బెటాలియన్ డీఎస్పీ విజయ్‌సింగ్ మీనా, శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామివ వారి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని, సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని, సిబ్బంది ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో జార్ఖండ్ 154 బెటాలియన్ ఇన్స్‌పెక్టర్ జితేంద్ర, దుమ్ముగూడెం సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలువ పందిళ్ళ నిర్మాణం ఏర్పాట్లు

**భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:**
ముక్కోటి ఉత్సవాల సందర్భంగా భద్రాచలం రామాలయానికి శనివారం రంగులు వేస్తూ సర్వాంగసుందరంగా తయారుచేస్తున్నారు. ఆలయంలోని ఆభయాంజనేయ స్వామి ఆలయం చుట్టు ప్రక్కల చలువ పందిళ్ళ నిర్మాణం పూర్తయింది. చిత్ర కూట మండపం ఎదురుగా భక్తులు నడిచి వెళ్లే వారికి ఎండ తగలకుండా పందిళ్ళ నిర్మాణం జరుగుతుంది. మరో పదిరోజుల్లో స్వామివారికి అవతారల ఉత్సవాలు ప్రారంభం నేపథ్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ చేస్తున్నారు. మరికొన్ని పనులను, యుద్ధ ప్రాదిపథకన ప్రారంభిస్తున్నట్లు ఈవో రమాదేవి వివరించారు. అలాగే ముక్కోటి పనులకు సంబంధించిన ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆమె శనివారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ముక్కోటి పనులకు సంబంధించిన టెండర్లు పూర్తికాగా వాటిలో కొన్ని నడుస్తుండగా మరికొన్ని ప్రారంభించాల్సి ఉందన్నారు. హంసవాహనం పనులను పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహణ ఇతర శాఖ అధికారులతో ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు.

## నేతల భవితవ్యం తేలేది నేడే ...?
## తెరుచుకోనున్న ఈవిఎం బాక్సులు




సత్తుపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త: సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీ చేసి తమ ఎన్నికల ప్రచారాలను నియోజకవర్గ వ్యాప్తంగా హోరాహోరీగా నిర్వహించారు. రంగంలో వివిధ పార్టీలకు చెందిన 23 మంది అభ్యర్థులున్నప్పటికీ ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల మధ్యే నువ్వా, నేనా అన్నట్లు ప్రచారం సాగింది. అభ్యర్థుల యొక్క భవితవ్యం ఈవిఎం బాక్సులలో నిక్షిప్తంగా దాగి ఉంది. ఓట్ల లెక్కింపు ఆదివారం ఖమ్మం శ్రీ కృష్ణ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో లెక్కింపనుండటంతో నేతల యొక్క భవితవ్యం ఆదివారం జాతకాలు వెల్లడి కానున్నాయి. సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున సండ్ర వెంకట వీరయ్య కారు గుర్తుపై పోటీ చేస్తుండగా, తెలుగుదేశం, సీపీఐ, వైఎస్ఆర్టీపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డా. రాఘమయి దయానంద్ హస్తం గుర్తుపై పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సండ్ర వెంకట వీరయ్య పాలేరులో ఒకసారి, సత్తుపల్లి నుండి 2009, 2014, 2018 లో తెలుగుదేశం పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొంది దాదాపు 30 సంవత్సరాలకు పైగా రాజకీయ అనుభవం ఉన్న సండ్ర వెంకట వీరయ్య ఈ ఎన్నికలలో సమీప కాంగ్రెస్ మహిళా అభ్యర్థిణిపై తలపడుతున్నారు. రాజకీయ అనుభవంతో పాటు నియోజకవర్గంలో ప్రజలకు కోసం కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేశానని, ఈ ఎన్నికలలో గెలుపు నాదేనని ఆయన ధీమా వ్యక్తం చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న డా. రాఘమయి దయానంద్ రాజకీయ అనుభవం లేక, వైద్య రంగంలో 20 వేళ్లకు పైగా అనుభవంతో పాటు ఈ రంగం ద్వారా ప్రజలకు సేవలందిస్తున్న ఆమె అనుభవం ఉన్న రాజకీయ చాణిక్యుడైన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యతో ఆమె తలపడుతున్నారు. తాను కాంగ్రెస్ మానిఫెస్టోలో 6 గ్యారెంటీ పథకాలతో పాటు తన వైద్య రంగ సేవల పట్ల ప్రజలు నన్ను ఆదరిస్తున్నారని దీనికి తోడు నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తన గెలుపు తథ్యమంటూ ఆమె ధీమా వ్యక్తం చేస్తున్నారు. వీరిద్దరూ ఎవరికి వారే గెలుపు నాది అంటే నాది అని పోటా పోటీగా ఉన్నారు. ఆదివారం లెక్కించే ఓట్లు ఎవరిని గెలిపిస్తాయో వేచి చూద్దాం.

నియోజకవర్గంలో 87.42 శాతం పోలింగ్ నమోదు :

సత్తుపల్లి అసెంబ్లీ ఎన్నికలలో గురువారం జరిగిన పోలింగ్‌లో 2 లక్షల 12 వేల 549 ఓట్లు పోలుకాగా, ఇందులో పురుషులు 1 లక్షా 3 వేల 965 మంది పురుషులుగానూ, మహిళలు 1 లక్షా 8 వేల 578 మంది మహిళలు, ఇతరులు 6 ఓటు హక్కును వినియోగించుకోగా, నియోజకవర్గ వ్యాప్తంగా 87.42 శాతం పోలింగ్ నమోదైంది. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ సారి రెండు శాతం పోలింగ్ తగ్గింది. మండలాల వారిగా పోలైన ఓట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తల్లాడ మండలంలో 45 వేల 747 ఓట్లకు గాను, 39 వేల 943 ఓట్లు పోలయ్యాయి.

ఇందులో పురుషులు 19675 మంది, మహిళలు 20,267 మంది కాగా మండలంలో 87. 31 పోలింగ్ నమోదైంది. కల్లూరు మండలంలో 53475 మంది ఓటర్లకు గాను 45064 ఓట్లు పోల్ కాగా, ఇందులో 21981 మంది పురుషులు, 23083 మంది మహిళలు ఓట్లు వేశారు. మండలంలో 84.27 శాతం పోలింగ్ నమోదైంది. పెనుబల్లి మండలంలో 43171 మంది ఓటర్లకు గాను, 40590 మంది ఓట్లు వేశారు. వీరిలో 19958 మంది పురుషులు కాగా, 20632 మంది మహిళలు ఓట్లు వేశారు. మండలంలో 94.01 శాతం పోలింగ్ నమోదైంది.

సత్తుపల్లి మండలంలో 64259 మంది ఓటర్లకుగాను 53032 మంది ఓట్లు పోలవగా, వీరిలో 25572 మంది పురుషులు కాగా, 27455 మంది మహిళలు ఓట్లువేయడం జరిగింది. మరియు ఇతరులు 5. మండలంలో 82.52 శాతం పోలింగ్ నమోదైంది. వేంసూరు మండలంలో 36463 మంది ఓట్లకు గాను 33920 ఓట్లు పోల్ కాగా, వీరిలో 16779 మంది పరుషులు, 17141 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మండలంలో 93.2 శాతం పోలింగ్ నమోదైంది. పె నుబల్లి మండలంలో అత్యధికంగా 94 శాతం పోలింగ్ నమోదు కాగా, సత్తుపల్లి మండలంలో అతి స్వల్పంగా 82.52 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గ వ్యాప్తంగా 292 పోలింగ్ బూత్‌లు ఉండగా, అత్యధికంగా రేగళ్లపాడు గ్రామంలో 172 వ బూత్ నెంబర్‌లో 96.90 శాతం పోలింగ్ నమోదు కాగా, అతి స్వల్పంగా అయ్యగారి పేటలోని 186వ బూత్ నెంబర్‌లో 65.61 శాతం పోలింగ్ నమోదైంది. పైన తెలిపిన ఓటర్లు నేతల భవితవ్యం నేడు తేల్చనున్నారు.

## వ్యక్తిపై వీధి కుక్క దాడి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలంలోని మెడికల్ కాలనీ ఎల్ఎఫ్ కాలేజీ చుట్టు పక్కల పదుల సంఖ్యలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. చుట్టు పక్కల ఉండే ప్రజలు భయబ్రాంతులకు లోనవుతున్నారు. నిత్యం ఎల్ఎఫ్ కాలేజీకి వెళ్లే విద్యార్థులు భయం భయంగా అడుగులు వేస్తూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళుతున్నారు. శనివారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో ఐటీసీలో పనిచేస్తున్న జక్కం నాగు డ్యూటీకి బైక్‌పై వెళ్తూ ఉండగా అతనిపై కుక్కలు దాడి చేసాయి. ఎడమ కాలును చీల్చి వేసాయి, బైక్‌పై నుండి క్రింద పడిపోయి రక్తం ధారళంగా పోయి అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని అటుగా వెళ్తున్న వ్యక్తులు కుక్కలను తరిమికొట్టి గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించారు. వేంటనే హాస్పిటల్‌లో వైద్యులు వైద్యం చేశారు. వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని, గ్రామపంచాయతీ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టి కుక్క కాటుకు ఇంకా పిల్లలు బలి కాకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సహకరించిన కార్యకర్తలకు, ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు: పొదెం వీరయ్య




భద్రాచలం, ప్రభాతవార్త: భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య శనివారం తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ .. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన నియోజకవర్గ ప్రజలకు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాలకు సహకరించి, వార్తలను ప్రజల్లోకి



తీసుకువెళ్ళటానికి కీలక పాత్ర పోషించిన మీడియాకు, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసినటువంటి నాయకులకు, కార్యకర్తలకు, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి మిత్రపక్షం హోదాలో సహకరించిన తెలుగుదేశం పార్టీ, సీపీఐ పార్టీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల రామాలయంలో శనివారం సాయంత్రం కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయంలో భక్తులు పాల్గొని ప్రత్యేక గీతాలను ఆలపించారు. మహిళ భక్తులు ఆలయంలో కార్తీక పూజలు జరిపారు. ఆలయ ప్రాంగణంలో జ్యోతిర్లింకారంలో దీపాలను వెలిగించి పూజలు చేశారు.




## పొదెం వీరయ్య గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




నవంబర్ 30వ తేదీన జరిగిన భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పొదెం వీరయ్య గెలుపొందాలని ఆకాంక్షిస్తూ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామంలోని శ్రీదాసాంజనేయస్వామి వారి ఆలయంలో ఆలయం పక్కనే ఉన్న అమ్మవారి గుడి, సాయిబాబా గుడిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బైరెడ్డి సీతారామరావు, శిరపు అప్పలరెడ్డిలు శనివారం పూజలు నిర్వహించారు. ఆదివారం జరిగే ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందాలని వారు దేవాలయంలో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు నిషేధం

### -దుమ్ముగూడెం మండలంలో 144 సెక్షన్ అమలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఆదివారం భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల లెక్కింపు కార్యక్రమం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, డీజేలు, బైక్ ర్యాలీలు, బాణాసంచా కాల్చడం, ప్రజలకు ఒక చోటే గుమి కూడడం చట్ట రీత్యా నేరమని దుమ్ముగూడెం పోలీసులు శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ నెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, 144 సెక్షన్ కూడా అమల్లో ఉందని, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. మద్యం అమ్మకాలపై కూడా నిషేధం ఉందని, ఆంక్షలను, నిబంధనలను ఉల్లంగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని దుమ్ముగూడెం పోలీసులు హెచ్చరించారు.

## ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు గడువు పెంపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి ఆదేశాల మేరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో ఓపెన్ 10, ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ దుమ్ముగూడెం అసిస్టెంట్ కో.ఆర్డినేటర్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల దుమ్ముగూడెం ఉపాధ్యాయుడు కలం సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 11వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా కానీ, దుమ్ముగూడెంలోని అభ్యసన కేంద్రంలోని కానీ సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 9490908837 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఓపెన్ ఇంటర్, టెన్త్ అడ్మిషన్స్ గడువు పెంపు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: 2023-24 విద్య సంవత్సరానికి అడ్మిషన్‌లు పొందుటకు ఈనెల 11 ఆఖరి తేదీ, ఓపెన్ టెన్త్ ఎటువంటి విద్యార్హత లేకపోయిన 14 సంవత్సరాలు నిండి, పుట్టిన తేది ధృవీకరణ పత్రంతో పదోవ తరగతి ప్రవేశం పొందవచ్చని, అదేవిధంగా కేవలం 5 సబ్జెక్ట్‌తో ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేయవచ్చునని బూర్గంపహాడ్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఆర్డినేటర్, ప్రిన్సిపాల్ జీ.చీన్యా, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ సీహెచ్.నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ ఇంటర్, టెన్త్‌కి ఓపెన్ స్కూల్ ఇచ్చే సర్టిఫికెట్స్‌కి ఎటువంటి తేడా లేదని, రెండు సమానం అని, ఓపెన్ ఇంటర్‌తో జేఈఈ, నీట్ ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు, ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. పూర్తి వివరాలు కొరకు 9701916240 ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరని తెలిపారు.




# ఇల్లెందు గడ్డపై గులాబీ జెండా ఎగురుతుంది

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు గడ్డపై గులాబీ జెండా ఎగరడం తథ్యమని గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న వారి నోళ్లుమూసుకునేలా భారాస గెలుపు ఉండబోతుందని ఇల్లెందు ఎమ్మెల్యే, భారాస అభ్యర్థి బాణోతు హరిప్రియనాయక్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం స్థానిక పాతబస్టాండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అభివృద్ధికి కొనుగోళ్లకు మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి వైపే మొగ్గుచూపారని అందులో బాగంగానే విజయం సాధించబోతున్నట్లు తెలిపారు. కరోనా కష్టసమయంలోనూ ప్రజలకు వెనుదన్నుగా నిలిచి ప్రజల కష్టసుఖాల్లో పాల్గొన్నానని ప్రజలు ఆ విషయాన్ని గుర్తించారని పేర్కొన్నారు. పార్టీని నమ్మించి చివరి నిమిషంలో పార్టీని వీడిన వారికి ప్రజలు తగిన బుద్ధిచెప్పనున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చి అభివృద్ధి చేశామని దందాలు, చందాలను బంద్ పెట్టామన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినప్పటికీ కరోనా రావడంతో కేవలం రెండు సంవత్సరాల



తమకున్న సమయంలో 70 ఏళ్లలో జరగని అభివృద్ధిని చేసిచూపించిన విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. కొంత మంది కోరం కొనుగోళ్లకు అమ్ముడుపోయినా పార్టీని నమ్ముకుని పార్టీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు పనిచేశారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా కారు గెలుపుకోసం నిరంతరం గులాబీ దళాలు కృషి చేశాయన్నారు. కాంగ్రెస్, ఎన్డీ, ఇతర పార్టీల నుంచి భారాసలో అనేక మంది చేరి పార్టీకి బలం చేకూర్చారని వారి సహాయసహకారాలతో ఇల్లెందులో గులాభీ జెండా ఎగరబోతుందని అన్నారు. గెలుపు తమదే అంటూ పేర్కొంటున్న వారికి కారుకు వచ్చే మేజారిటీతో కళ్లు తేలేయడం తప్పదన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నాదేండ్ల శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ రేణుక, వైస్ ఛైర్మెన్ జానీపాష, దాస్యం ప్రమోద్, బబ్లూ, కౌన్సిలర్ జేకే.శ్రీను, పాషా, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# దేధీప్యమానంగా అయ్యప్ప మహా పడిపూజ

## -అయ్యప్పపాటలతో అలరారిన భక్తజనం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

పట్టణంలోని చెరువుకట్ట సమీపంలో కోటిగురుస్వామి ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం దేధీప్యమానంగా సాగింది. వందలాదిగా తరలివచ్చిన అయ్యప్ప మాలధారులతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విద్యుత్తుకాంతుల





నడుమ అయ్యప్పస్వామిని చూసి అయ్యప్ప మాలధారులతో పాటు భక్తులు తరించిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో గురుస్వాములు ఆలపించిన అయ్యప్ప పాటలతో ఆ ప్రాంతమంతా స్వామియే శరణం అయ్యప్ప అంటూ మార్మోగిపోయింది. 41రోజులపాటు దీక్షను చేపట్టిన అయ్యప్ప భక్తులు ఈ మహాపడిపూజ కార్యక్రమంలో పాల్గొని తరించిపోయారు. ఈ సందర్భంగా మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించిన కోటి గురుస్వామి పలువురు గురుస్వాములను, కన్నెస్వాములను శాలువాలు, నాగరాజలతో ఘనంగా సన్మానించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడు, సుబ్రమణ్యస్వాములతో పాటు కొలువుదీరిన అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారులకు, భక్తులకు కోటి గురుస్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ మహాపడి పూజకార్యక్రమంలో గురుస్వాములు నగేశ్, బిక్షపతి, ఏటూజడ్ శ్రీనివాస్, చారీతో పాటు పలువురు గురుస్వాములు పాల్గొన్నారు.

## కామేపల్లి మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



కామేపల్లి మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ఆదివారం ఎలక్షన్ కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమలులో ఉంది కాబట్టి ఎలక్షన్ కమిషన్ అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు నిర్వహించకూడదని ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ శనివారం తెలిపారు.డీజేలు ఉపయోగించారాదని, బాణసంచాలు కాల్చడం చేయవద్దని, నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండరాదని అన్నారు.ఎటువంటి రెచ్చ గొట్టే ప్రసంగాలు చేయరాదని ఫలితాల తర్వాత ఎలక్షన్ కమిషన్ అనుమతితోనే మాత్రమే విజయోత్సవ ర్యాలీ నిర్వహించుకోవాలని కోరారు.నిబంధనలు అతిక్రమించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.ఈ మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు.

## కాంగ్రెస్ అభ్యర్థి కనకయ్య గెలుపు ఖాయం

కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:





ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదివాసి విభాగం నుండి గరిడేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భట్టు రాంజీ నాయక్ సేవలను గుర్తించి రాంజీ నాయక్ ను ఇల్లందు నియోజకవర్గ అబ్జర్వర్ పరిశీలకులుగా నియమించారు. దివంగత మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో గరిడేపల్లి గ్రామం నుండి న్యూ ఢిల్లీ వరకు



ప్రజా సేవలో ఎనలేని పోరాటాలు చేశారు.ఎందరో వ్యక్తులు పార్టీ మారిన ఇప్పటివరకు పార్టీలు మారని చరిత్ర రాంజీ నాయక్ తన ప్రజలను వేరే పార్టీలో చేరకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. గరిడేపల్లి , జోగ్గూడెం, బర్లగూడెం, కొత్త లింగాల, పాత లింగాల, నియోజకవర్గంలోని మొత్తం తండాలలో, గ్రామాలలో తమ స్నేహితుడైన కోరం కనకయ్య ను గెలిపించాలని విస్తృత పర్యటన చేశారు. భారీ మెజార్టీతో గెలిపించాలని భట్టు రాంజీ నాయక్ ప్రతి తాండలలో సుడిగాలి పర్యటనలు చేసి చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లి బాబు యాదవ్,శంకర్ నాయక్, ఫత్తే మహమ్మద్,భట్టు నాను నాయక్, పెంట్యా నాయక్ ,భాస్కర్ నాయక్, మధు నాయక్,సంతోష్, పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఉత్కంఠ - పెరిగిన పోలింగ్ శాతంతో పరేషాన్

## గెలుపోటముల్ని నిర్ణయించేది కామేపల్లి

కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో రాజకీయ పక్షాల్లో ఉత్కంఠ నెలకొంది.గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ఫలితాలపై రాజకీయ పక్షాలతో పాటు ఓటర్లు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికలపై గెలుపు ధీమాపై ఎవరికి వారే లెక్కలు వేసుకుంటున్నారు. గ్రామస్థాయి,మండల స్థాయి నేతలు ఉమ్మడిగా కూర్చుని బూత్‌లవారీగా లెక్కలు వేసుకుంటున్నారు.2018లో జరిగిన ఎన్నికల కంటే ఈ దఫా పోలింగ్ ప్రశాంతంగా జరగటమే కాకుండా పోలింగ్ శాతం కూడా పెరిగింది.ఆదివారం నేతల భవిష్యత్‌ను ఈవిఎంలు తేల్చనున్నాయి.ఇల్లందు నియోజకవర్గంలో నెలకొన్న పోటీలో ఎవరికివారే గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.అభివృద్ధి గెలిపిస్తుందని అధికార పార్టీ, లేదు ఆత్మగౌరవం గెలిపిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి.దీంతో కామేపల్లిలో చివరి వరకు కూడా సస్పెన్స్‌నే నెలకొంది.సైలెంట్ ఓటింగ్‌పై అభ్యర్దులు సైతం ధీమాను వ్యక్తం చేస్తున్నారు.ప్రణాళికతో వేయించుకున్న ఓటింగ్‌పై ఆశలు పెట్టుకున్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది.లెక్కలు అంచనాలకు చిక్కని విధంగా ఓటర్లు ఓట్లు వేయటంతో ఉత్కంఠ నెలకొంది.ఉత్కంఠ వీడాలంటే అందరూ ఆదివారం వరకు వేచిచూడాల్సిందే.డబ్బు ప్రభావంతో అభ్యర్దుల విజయం మారనుందా, డబ్బుల పంపకాల విషయంలో గ్రామాల్లో చోటుచేసుకుంటున్న స్వల్ప వాగ్విదాలు ఎటువైపు దారితీయనున్నాయని చర్చలు సాగుతున్నాయి.ఇల్లందు నియోజకవర్గంలోనే కామేపల్లి మండల ఓటర్లు విలక్షణ తీర్పును ఇవ్వనున్నారు.అభ్యర్దుల గెలుపు ఓటములను నిర్దేశించేది కామేపల్లి ఓటర్లేనని తేటతెల్లమవుతుంది. స్ట్రాంగ్ రూంలలో భద్రంగా అభ్యర్దుల భవితవ్యం ఉండగా గెలుపు ఓటములపై జోరుగా ఎడతెరిపి లేకుండా చర్చలు సాగటంతో రాజకీయ పక్షాల్లో పొలిటికల్ ఫీవర్ నెలకొంది.

గత రెండు రోజులుగా ఓటింగ్ సరళిపై గ్రామగ్రామాన లెక్కలు వేసుకుంటున్నారు.ఎక్కడ చూసినా అవే చర్చలు సాగుతున్నాయి.కామేపల్లి మండల వ్యాప్తంగా 84.91 శాతం పోలింగ్ నమోదు కావటంతో ఆ ఓటింగ్ ఎవరిపై ప్రభావం చూపనుందోనని చర్చోచర్చలు సాగుతున్నాయి.ఉత కంఠతను రేపుతున్నాయి.రాజకీయ పక్షాలు, అభ్యర్దులు లోలోపల ఉత్కంఠకు గురౌతూనే బయట మాత్రం మేకపోతు గాంబీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు.గెలుపు ఎవరిదో అని ఒకరు, తమదే విజయం అంటున్న అభ్యర్దులు,సర్వేలపై చర్చోపచర్చలు, ఈవిఎంలో నిక్షిప్తమైన విజయాలపై రేయింబవళ్లు కూడికలు, తీసివేతలు, గెలుపు ధీమాలు ఉత్కంఠ అంశాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. సర్వే ఫలితాలపై కూడా దృష్టి సారించి గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నాయి.


# నేడు ప్రజాతీర్పు..

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: శాసన సభ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలోనే ఇల్లెందుకు ఓ చరిత్ర ఉందనేది అందరికీ తెలిసిన విషయమే..ఇక్కడ గెలిచేది ఓ పార్టీ ఐతే రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది మరోపార్టీ అనేది ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ దఫా జరిగిన ఎన్నికలు మాత్రం అందుకు భిన్నంగా ఉండబోతున్నాయనేది అందరి మాట..ఈ సారి ఎన్నికల్లో ఇక్కడ గెలిచే పార్టీనే రాష్ట్రంలో ప్రభుత్వాన్ని సైతం ఏర్పాటు చేస్తుందని అందరూ అంచనా వేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి ఇల్లెందులో ద్విముఖపోటీ మాత్రమే కొనసాగిందని చెప్పొచ్చు. అది కారు, హస్తం పార్టీల మధ్యే పోటీ అనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలోనే ఇరు పార్టీలు పోటీపోటీగా ప్రచారాన్ని నిర్వహించాయనే చెప్పొచ్చు. వాస్తవానికి గులాబీ పార్టీ ముందస్తుగానే అభ్యర్థులను ప్రకటించి ప్రచారం చేపట్టినప్పటికీ హస్తం పార్టీ మాత్రం అభ్యర్థి ప్రకటన ఎన్నికలు మరో 20 రోజులు ఉన్నాయన్న సమయంలో ప్రకటించింది. అప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్న కారుకు లేట్‌గా వచ్చినా కాంగ్రెస్ అభ్యర్థి కారుకు గట్టిగానే సమాధానమిస్తూ ప్రచారంలో దూసుకెళ్లడంతో పాటు గెలుపును పక్కాచేసుకున్నాడనే వార్తలు వినబడుతున్నాయి. ముఖ్యంగా ఇల్లెందు నియోజకవర్గంలో గులాబీ పార్టీకి ముందుగా



పాజిటివ్ వేవ్స్ ఉన్నప్పటికీ షాడో వల్ల ఒక్కసారిగా అసంతృప్తులందరూ చేయికి చేయందించారనే చెప్పొచ్చు. దీంతో కారు జోరు తగ్గడం హస్తం ఊపందుకోవడం అలా జరిగిపోయింది. ఈ క్రమంలో ప్రజలందరిలో సైతం గెలిచేపార్టీ హస్తమేననే మౌత్‌టాక్ రావడంతో కాంగ్రెస్ జోరందుకోవడం నాయకుల్లో జోష్‌పెరగడం జరిగింది. 40రోజుల పాటు చేసిన ప్రచారం ఒకెత్తైతే గులాబీ పార్టీకి చివరి రెండు రోజులు కష్టాలే మిగిలాయనే చెప్పొచ్చు. డబ్బుల పంపకాల విషయంలో షాడో పెట్టిన ఇబ్బందులతో ఏకంగా ప్రజలందరూ రోడ్లపైకి ఎక్కడం సంబంధింత గులాబీ నేతలు సైతం చేతులెత్తేయడంతో ఆ పార్టీ ప్రతిష్ట బజారునపడ్డటైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఒక్క సారిగా హస్తం గ్రాఫ్ పెరగడంతో ఓటర్లు గులాబీ బాస్‌మీద ఉన్న వ్యతిరేకతతో హస్తంకు మొగ్గుచూపారంటూ సొంతపార్టీ నేతలే ఒప్పుకోవడం చెపుకోదగ్గ విషయం. ఏది ఏమైనా ఇల్లెందు గులాబీ బాస్ మాత్రం 9వేలకు పైగా మెజార్టీతో గెలవబోతున్నామనే ధీమాను వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఇక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం గెలుపు తమదేనని పక్కాగా చెబుతుండటంతో పెట్టెల్లో(ఈవీఎంలలో) ఓటర్లు నిక్షిప్తం చేసిన అభ్యర్థుల జాతకాలు నేడు తెరుచుకోనున్నాయి. ఓటర్లు కారువైపుకు మొగ్గు చూపారా లేదా హస్తంకు చేయూతనిచ్చారా అనేది ఆదివారం తెలియనుంది.

పట్టం కట్టేదెవరికో.. పక్కకు నెట్టేదెవరినో
పెట్టెల్లో భవితవ్యం..ఆందోళనలో అభ్యర్థులు
గెలుపుపై హస్తం, కారు అభ్యర్థుల మేకపోతు గాంభీర్యం
ఎన్నికల సరళిపై ఎవరికి వారే సమీకరణాలు
సంబురాలకు ఇరుపార్టీల నేతల ముందస్తు ఏర్పాట్లు
ఇల్లెందులో హస్తందే హవా అంటున్న రాజకీయ విశ్లేషకులు
నేటి ఓట్ల లెక్కింపుతో నిగ్గుతేల్చనున్న ఓటర్లు



## ర్యాండమైజేషన్ ద్వారా ఓట్ల లెక్కింపు సిబ్బంది కేటాయింపు

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల**

కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త: ఈ నెల 3వ తేదీ ఆదివారం నిర్వహించనున్న శాసనసభ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు విధులు కేటాయించిన లెక్కింపు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో లెక్కింపు పరిశీలకులు గణేష్, వినేష్ కుమార్, రిటర్నింగ్ అధికారుల సమక్షంలో లెక్కింపు సిబ్బంది 2వ విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు జరగనున్న లెక్కింపు ప్రక్రియ పర్యవేక్షణకు ఐదుగురు పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. కొత్తగూడెంనకు కమల్ కిషోర్, ఇల్లెందుకు హరికిషోర్, అశ్వారావుపేటకు వినేష్‌కుమార్, భద్రాచలంకు గణేష్, పినపాకకు కంటి శేఖర్‌సింగ్ పరిశీలకులుగా వ్యవహరించనున్నట్లు చెప్పారు. మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఆదివారం ఉదయం పూర్తి చేస్తామని అన్నారు ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పినపాక 18 రౌండ్లు, ఇల్లెందుకు 18 రౌండ్లు, కొత్తగూడెంకు 19 రౌండ్లు, అశ్వారావుపేటకు 14 రౌండ్లు, భద్రాచలంకు 13 రౌండ్లు చొప్పున లెక్కింపు ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సెంటర్ వద్ద విధులు నిర్వర్తించే అధికారులకు సూచనలు చేసిన ఎస్పీ

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:



ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎవరైనా వ్యక్తులు కౌంటింగ్ సెంటర్ వద్దకు మద్యం సేవించి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు, నాయకులు, వివిధ పార్టీల కార్యకర్తలు పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## ఐడీవోసీకి చేరుకున్న పినపాక ఓట్ల లెక్కింపు పరిశీలకులు

కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:



పినపాక నియోజకవర్గానికి ఓట్ల లెక్కింపు పరిశీలకులుగా ఎన్నికల సంఘం నియమించిన కంటి శేఖర్‌సింగ్ శనివారం ఐడీవోసీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. జిల్లా ఎన్నికల అధికారి లెక్కింపు ప్రక్రియపై ఏర్పాట్లను వివరించారు.

## బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి శనివారం జిల్లా కోర్టు వెనుకాల ఉన్న షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ, బాలికల వసతి గృహాన్ని జడ్జి తనిఖీ చేశారు. వసతి గృహం పరిసర ప్రాంతాలతో పాటు సౌచాలయాలను పరిశీలించారు. వసతి గృహం వంటశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను పరిశీలించారు. హాస్టల్ వార్డెన్ సునీతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడా



రు. వసతి గృహం తరగతి గదులను, ఫ్యాన్లు, తాగునీరు, వసతి గృహం సౌకర్యాల పట్ల న్యాయమూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట నిరంజన్‌రావు, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## గెలుపోటములపై భారీగా బెట్టింగ్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

విషయాలన్నింటికీ ఇంకా కొద్ది గంటల్లోనే తేటతెల్లం కానుంది. అయితే తమ పార్టీ వారే ఖచ్చితంగా గెలుస్తారంటూ, తమకు ఓట్లు వేసిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఇప్పటికే కొన్ని పార్టీల నాయకులు ప్రెస్‌మీట్‌లు ఏర్పాటు చేసి మరి చెప్పున్నారు. అయితే ఎగ్జిట్‌పోల్ ఆధారంగా చూసుకుంటే తమకు ఎదురు లేదని చెప్పున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో భారీగానే పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ బీఆర్‌ఎస్‌కు పోటీగా అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లెందు, పినపాకలో కాంగ్రెస్ పార్టీ బరిలో ఉండగా ఈ రెండు పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది. అయితే కొత్తగూడెం నియోజకవర్గంలో మాత్రం త్రిముఖ పోటీ నెలకొందనే చెప్పవచ్చు. కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ, స్వతంత్ర అభ్యర్థి జలగం ఇలా ముగ్గురి మధ్య గట్టి పోటీ ఉందనే చెప్పక తప్పదు. అయితే కొత్తగూడెంలో గెలుపు ఓటములపై భారీగానే బెట్టింగ్‌లు సాగాయనే చెప్పాలి. కారు గెలుస్తుందా... లేదా కారును ఓడించి కంకి కొడవలి వస్తుందా... ఈ రెండింటిని కాదని సింహం సింగిల్‌గా గెలిచి నిరూపిస్తుందా అంటూ పరిపరి విధాలుగా ఎనాలిసిస్ చేస్తున్నారు. అయితే ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. కౌంటింగ్ సిబ్బందిని కూడా ర్యాండమైజేషన్ చేసి కేటాయించినట్లు తెలుస్తోంది.

# నేడు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకూ అనుమతి లేదు

**- ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు**

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త: రేపు తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు విజయోత్సవ ర్యాలీలు



నిర్వహించకూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కాలేజీ పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌తో నిరంతరం తనిఖీలు నిర్వహిసునతన్నామని అన్నారు. అభ్యర్థులు ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు నిషేదిత వస్తువులు అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటిల్స్, సెల్‌ఫోన్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెకినకంపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని అన్నారు. తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమీషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

# నేడు బిపి,షుగర్ ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగించుకోండి

## మేఘ శ్రీ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు టి.పవన్ కుమార్



*బోనకల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పిటల్ నందు ప్రతినెలా మొదటి ఆదివారం నిర్వహించే బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును సద్వినియోగించుకోవాలని మేఘశ్రీ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు టి.పవన్ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని స్థానిక మేఘశ్రీ హాస్పిటల్‌లో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రముఖ వైద్యులు టి.పవన్ కుమార్ మాట్లాడుతూ బిపి, షుగర్ బాధపడుతున్న వారు తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి, అనారోగ్యంతో ఉన్న వారు ప్రతినెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే బిపి, షుగర్ క్యాంపు పేదలకు ఓ వరమన్నారు. ఈ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.100 కే నిపుణులైన వైద్యులు పరీక్షించి నెలకుసరిపడా నాణ్యమైన మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సామాజిక సేవా దృక్పథంతో ప్రజలు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ క్యాంపును నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వీటితో పాటు ప్రతి ఆదివారం జనరల్, ఆర్థో, డెర్మటాలజీ, ఫిజియోథెరపీ తదితర సేవలందిస్తున్నామన్నారు. అన్ని రకాల జబ్బులకు 24/7 అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ఈ సదావకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు. ప్రతినెల నిర్వహించే క్యాంపు సేవలను ప్రజలకు అందిస్తున్న మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జనరల్ వైద్యులు డా.సాయికుమార్, క్యాంపు నిర్వాహకులు ఆర్ఎంపిడబ్ల్యు ఎటిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, సాధనపల్లి అమర్‌నాథ్, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

# గార్లపాడులో ప్రతిష్టించిన విగ్రహాన్ని సందర్శించిన సోనుసూద్ బృందం

*-గుర్రం వెంకటేశ్వర్లు ఇంటికి వచ్చిన సోనుసూద్ బృందం-ఆనందంలో మునిగి పోయిన గుర్రం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు*



*బోనకల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త*

మండల పరిధిలో ఉన్న గార్లపాడు గ్రామానికి ఇడియట్ టూర్‌లో భాగంగా సోనుసూద్ బృందం గార్లపాడు శనివారం వచ్చారు. సోనుసూద్ బృందం రావడంతో గుర్రం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పూలతో ఆహ్వానించారు. గ్రామంలో గుర్రం వెంకటేశ్వర్లు ప్రతిష్టించిన సోనుసూద్ విగ్రహాన్ని సందర్శించారు. అనంతరం సోనుసూద్ బృందం మీడియాతో మాట్లాడుతూ ఈ గ్రామానికి రావడం చాలా సంతోషమని, ఆయన విగ్రహం పెట్టడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తప్పకుండా మీ గ్రామానికి ఆయన పుట్టిన రోజుకి మీ గ్రామానికి తీసుకు వసానని ఆయన మాట ఇచ్చారు. తర్వాత గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2021 నవంబర్ 14న విగ్రహాన్ని స్థాపించినట్టు తెలిపారు. తనకు సోనుసూద్ అంటే చాలా ఇష్టమని, కరోనా సమయంలో ఆయన సేవలు చూసి విగ్రహం పెట్టడం జరిగిందన్నారు. సోనుసూద్ తమ గ్రామానికి తప్పకుండా రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ముఖపాటి అప్పారావు, బోనకల్ ఎంపిపి గుగులోత్ రమేష్, సాతెల్ల శ్రీను, ఉప సర్పంచ్ ముఖపాటి వీరయ్య, కేతినేని సత్యనారాయణ, కృష్ణ, గంధం పుల్లయ్య, గంధం వంశీ, గంధం ఆనంద్, గుర్రం వేణు, గుర్రం విష్ణు, మోదుగు ఆశోక్, కనకపొడి కోటి, మోదుగు ప్రవీణ్, మోదుగు వెంకులు, కనకపూడి శ్రీను, ఏసుపోగుఆశోక్ పాల్గొన్నారు.

## స్నేహితురాలికి ఆర్థిక సాయం



*పాల్వంచ రూరల్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*

ఒక ఆపదలో ఉన్న స్నేహితురాలికి పాల్వంచ బొల్లోరిగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1985-86 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి గీతారాణి అనే స్నేహితురాలికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి స్నేహభావాన్ని చాటుకున్నారు., శనివారం స్థానిక కేటీపీఎస్ ఇంజనీరింగ్ అసోసియేషన్ హాల్‌లో గత పది రోజులుగా పూర్వ విద్యార్థులందరూ తోటి విద్యార్థుల నుంచి వసూలు చేసిన లక్ష రూపాయలను గీతారాణికి ఇచ్చారు. ఎంతో మంది బందువులు ఉన్నప్పటికీ 38 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదువుకున్న నా తోటి స్నేహితులందరూ నా ఆపదను గమనించి తనకు ఆర్థిక సాయం అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, సీహెచ్ వీరయ్య, తోట మల్లేశ్వరరావు, వేముల శ్రీను, గాడేపల్లి వీరభద్రం, శ్రీపాద విజయ్, వంశీ, ఉత్తరాచారీ,ప్రసాద్‌రెడ్డి, వాణి, మీరా, పద్మావతి, సీత, విజయశ్రీ, జీవమ్మ, తహసీల్‌లు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా యెల్లో కలర్‌డే వేడుకలు



*పాల్వంచ, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో యెల్లో కలర్‌డేను శనివారం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు యెల్లో కలర్ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు యెల్లో కలర్‌లో ఉన్న పండ్లను, పూవ్వులను, ఆట వస్తువులను సేకరించి పాఠశాలకు తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, పీపీటీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.






## సిపిఎం నాయకురాలు మృతి



*బోనకల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పెద్దబీరవెల్లి గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకురాలు ఎర్రనాగుల వెంకట నర్సమ్మ (105) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు 12 మంది సంతానం. 8 మంది కొడుకులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆమె పార్థీవ దేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబులు సందర్శించారు. ఆమె పార్థీవ దేహంపై ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. వీరితో పాటు పార్టీ శాఖ కార్యదర్శి పెద్దప్రోలు కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ, ఆళ్ల ప్రసాద్, పార్టీ సభ్యులు మాదినేని నర్సింహారావు, ఆళ్ల హనుమంతరావు, కొనంగి వేణు తదితరులు వెంకట నర్సమ్మకు నివాళ్లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

*బోనకల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త*



ఆదివారం మధిర అసెంబ్లీ ఎన్నికల లెక్కింపు జరుగుతున్నందున మండలంలో ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, డిజెలు, బైక్‌ర్యాలీలు, బాణాసంచా కాల్చడం అనుమతి లేదని, ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని బోనకల్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. ప్రజలు ఒకేచోట గుమికూడడం, చట్టరీత్యా నేరమని, ఈనెల 5 వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖ వారికి సహకరించాల్సిందిగా కోరారు. మద్యం అమ్మకాలపై కూడా నిషేధం విధించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వీరయ్యను కలిసిన కొత్వాల

*పాల్వంచ, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యను డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటిసారి శనివారం భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పొదెంను కలుసుకొని పుష్పగుచ్చాన్ని అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏరట్పటు ఖాయమని, ఎగ్జిట్‌పోల్స్ చెప్తున్నాయని, కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, కొండం వెంకన్న, భట్టు మురళి, మధు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో జారె పూజలు




*దమ్మపేట, డిసెంబర్ 2 (ప్రభాతవార్త):*
అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారె ఆదినారాయణ మండల కేంద్రం దమ్మపేటలో గల అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రానున్న నేపథ్యంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారితో కొంత సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి యుగంధర్, యార్లగడ్డ భాస్కరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు 144 సెక్షన్ అమలు

*నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు*

దమ్మపేట, అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 2 (ప్రభాతవార్త):
శాంతిభద్రతల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు, రేపు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీస్ శాఖ సూచించింది. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లోని ప్రజలు, పార్టీల కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎన్నికల లెక్కింపు కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం 6గంటల నుండి సోమవారం ఉదయం 6గంటల వరకూ ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, డిజెలతో ర్యాలీలు, ఒకేచోట గుమిగూడటం, బాణసంచా కాల్చడం చట్టరీత్యా నేరం అని అన్నారు. కావున దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో ప్రజలు పోలీస్‌లకు సహకరించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## విలీన గ్రామాల ప్రజలకు శుభవార్త !

**-నేరుగా భద్రాచలం టూ పాడేరు ఆర్టీసీ బస్సు సౌకర్యం**

*భద్రాచలం, (ప్రభాతవార్త) :*
తెలంగాణ రాష్ట్ర విభజనలో భద్రాచలం మండలంలోని 5 పంచాయతీలు ఆంధ్రలో కలిసిన విషయం విధితమే. ఆ పంచాయతీలోని ప్రజలకు జిల్లా కేంద్రం పాడేరు కాగా జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి బస్సు సౌకర్యం లేక విలీన ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండేవారు. వీరి వినతులు విన్న ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ యాజమాన్యం పాడేరు నుండి భద్రాచలంకు ఒక ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యం కల్పించుటానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శనివారం పాడేరు డిపో నుండి భద్రాచలం ఎక్స్‌ప్రెస్ సర్వీసును ఉదయం గంటలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ జెండా ఊపి రవాణాకు అనుమతించారు. ఈ సందర్భంగా బస్సు యొక్క రవాణా సౌకర్యాలను వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బస్సు పాడేరులో ఉదయం 11.30 గంటలకు బయలుదేరి అరకుకు 12.30 గంటలకు చేరి, మరలా అరకులో 13 గంటలకు బయలుదేరి చింతపల్లి, సీలేరు, డొంకరాయి, చింతూరు, కూనవరం, నెల్లిపాక మీదుగా భద్రాచలంకు రాత్రి 23 గంటలకు చేరుకుంటుందని వెల్లడించారు. మరుసటి రోజు ఉదయం 7.30 గంటలకు భద్రాచలంలో బయలుదేరి, పాడేరుకు 15.45 గంటలకు చేరుకుంటుందని, ప్రతి రోజు పాడేరు నుండి భద్రాచలం మరియు భద్రాచలం నుండి పాడేరుకు బస్సు సౌకర్యం కల్పించబడిందని తెలియజేశారు. అరకు నుండి భద్రాచలం టిక్కెటు ధర (పెద్దలకు) రూ.480, పిల్లలకు రూ.240, పాడేరు నుండి భద్రాచలంకు టిక్కెట ధర పెద్దలకు రూ.420, పిల్లలకు రూ.210 కేటాయించడం జరిగిందని తెలిపారు. కావున యాత్రికులు, ప్రయాణికులు, ఉద్యోగస్తులు, ప్రజలు ఈ బస్సు సర్వీసును ఉపయోగించుకోవాల్సిందిగా పాడేరు డిపో మేనేజర్ తెలియజేశారు.

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 2 - (ప్రభాతవార్త):*
ఆదివారం తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు టూటౌన్ సీఐ రమేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు, ప్రజలు గుమికూడటం, బాణసంచాలు కాల్చవద్దని అన్నారు. ఈ నెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, 144 సెక్షన్ కూడా అమలు చేస్తారని, ప్రజలు , పార్టీల నాయకులు గమనించి తమకు సహకరించాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 2 :*
మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామానికి చెందిన తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు రూ.5,500 అందజేశారు. దానధర్మ ట్రస్ట్ నిర్వాహకురాలు గంటా రాధ అభ్యర్థన మేరకు ప్రముఖ వైద్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ కోటేశ్వరరావు సహకారంతో చిన్నారులకు రూ.5,500 ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, మీరా హుస్సేన్, గాజుల రమేష్‌కుమార్, అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 2 :*
మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కాలుష్యం రకాలు, నివారణ పద్ధతులు అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో సాగర్, రస్మిక, ఉమా మహేశ్వరీ, మహిమ, జశ్వంత్‌లు విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, మీరా హుస్సేన్, గాజుల రమేష్‌కుమార్, అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో 144 సెక్షన్ అమలు-సీఐ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 2 :*



ఈ నెల 30న ఆదివారం పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తున్న సందర్భంగా మణుగూరు మండలంలో 144 సెక్షన్ అమలులో ఉందని మణుగూరు సీఐ ఎ.రమాకాంత్ శనివారం తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఆయా పార్టీల శ్రేణులు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదన్నారు. డీజేలు పెట్టి బైకు ర్యాలీలు, బాణా సంచాలు కాల్చడం, ప్రజలందరూ ఒకే చోట గుంపులుగా ఉండటం చట్టరీత్యా నేరం అన్నారు. ఈ నెల 5 తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉందని మండలంలోని 144 సెక్షన్ అమల్లో ఉందని ఆయన తెలిపారు. ప్రజలు, పార్టీల శ్రేణులు పోలీసులకు సహకరించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

## సెల్‌ఫోన్ రిపేర్ షాపులో చోరీ

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 2 - (ప్రభాతవార్త):*
రామవరం సెంటర్‌లో ఉన్న సెల్ రిపేర్ షాపులో శుక్రవారం రాత్రి చోరీ జరిగిందని, ఈ చోరీలో రిపేర్‌కు ఇచ్చిన ఐదు టచ్ మొబైల్స్, రూ.3 వేలు నగదు అపహరణకు గురైందని షాపు యజమాని షేక్ ఆలీం తెలిపాడు. ఈ మేరకు టూటౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. శుక్రవారం రాత్రి 9.15 గంటలకు తాను షాప్‌ను బంద్ చేసి ఇంటికి వెళ్లిపోయానని, మరలా శనివారం ఉదయం 7.15 గంటలకు షాపు వద్దకు వెళ్లి చూడగా ఆపు తాళం పగులగొట్టి ఉంది. అనుమానం వచ్చి పరిశీలించగా రిపేర్‌కు ఇచ్చిన మొబైల్స్‌తో పాటు రూ.3 వేలు నగదును ఎత్తుకెళ్లారు. సెల్‌ఫోన్ల విలువ రూ.50 వేలతో పాటు నగదు పోయిందని, పూర్తి విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు.




## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

### స్పందించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు



*పినపాక, డిసెంబర్ 02, (ప్రభాతవార్త)*
మండల పరిధిలోని బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన బాలిక కొమరం జోష్న (13) అనారోగ్యంతో మృతి చెందింది. బాలిక అంత్యక్రియలకు సైతం కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు తమవంతు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. సాయం అందించిన జర్నలిస్టులు శ్రీరాం బృహస్పతి, కట్టా శ్రీనివాస్, బిల్లా నాగేందర్, తోట గంగాధర్, భాస్కర్, గుమాసు శంకర్, సమ్మయ్య ఉన్నారు. కష్టాన్ని తెలుసుకుని అడగకుండానే సాయం అందజేసిన జర్నలిస్టులకు మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. పేద కుటుంబాలకు అండగా ప్రెస్‌క్లబ్ సభ్యులు ఉంటామని శ్రీరామ్ బృహస్పతి తెలియజేశారు.

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

### -144 సెక్షన్ అమలు-మద్యం అమ్మకాలు నిషేధం

*పినపాక, డిసెంబర్ 02, (ప్రభాతవార్త)*



నవంబర్ 30న జరిగిన ఎన్నికల కౌటింగ్ ఆదివారం నిర్వహించనున్న నేపథ్యంలో మండలంలో 144 సెక్షన్ సోమవారం వరక అమలులో ఉంటుందని అదే విధంగా మద్యం దుకాణాలు తీయడానికి అనుమతి లేదని ఏడూళ్లబయ్యారం సిఐ శివ ప్రసాద్ తెలిపారు. మండల వ్యాప్తంగా సెక్షన్ 144 అమలులో ఉంటుందని, గెలిచిన అభ్యర్థి తాలూకా ఏ పార్టీ నాయకులైనా, కార్యకర్తలైనా విజయోత్సవ ర్యాలీలకు, డిజెలకు అనుమతి లేదని, మద్యం అమ్మకాలపై నిషేధం ఉంటుందని సిఐ తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. నలుగురి కంటే ఎక్కువ మంది గుమి కూడొద్దని, వీధుల్లో బాణా సంచా కాల్చొద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ఊరేగింపులు సభలు ర్యాలీలు నిర్వహించరాదు

*అశ్వాపురం,డిసెంబర్02,(ప్రభాతవార్త).*



సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నేడు (ఆదివారం)వెలువడుతున్న నేపథ్యంలో మండల రాజకీయపార్టీల నాయకులు ముందస్తుగా ఊరేగింపులు సభలు సమావేశాలు ర్యాలీలు బాణాసంచా పేల్చడంలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని సీఐ రవీందర్ తెలిపారు.శనివారం ఆయన విడుదలచేసిన పత్రికా ప్రకటనలో 5వ తారీఖువరకు ఎన్నికల కోడ్ అమలులో వున్నందున 144సెక్షన్ వర్తిస్తుందని అన్ని రాజకీయపార్టీల నాయకులు సంయమనం పాటించి సహకరించాలని కోరారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అఖిలపక్ష నాయకులకు ఓటర్లకు కృతజ్ఞతలు

*అశ్వాపురం,డిసెంబర్02,(ప్రభాతవార్త).*
సీపీఐ టీజేఎస్ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపును కాంక్షిస్తూ అహర్నిశలు శ్రమించిన మండల సీపీఐ టీజేఎస్ పార్టీల నాయకులకు ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య కృతజ్ఞతలు తెలిపారు.